www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 27 డిసెంబర్ 2023 5 ఏలూరు

పనిభారం తగ్గించాలని వాలంటీర్ల వినతి


వినతిని అందిస్తున్న వాలంటీర్లు

ముదినేపల్లి: పని భారం తగ్గించాలని, పనికితగ్గ వేతనం చెల్లించాలని కోరుతూ స్థానిక సచివాలయ పరిధిలోని 32 మంది వాలంటీర్లు మంగళవారం ఎంపిడిఒ పి.మల్లేశ్వరిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది చేయాల్సిన విధులను కూడా వాలంటీర్లతో చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో సమ్మెలోకి వెళ్లే ఆలోచన ఉన్నట్లు చెప్పారు. సచివాలయ పరిధిలోని ఇంటి పన్నుల వసూలు, ఇతరత్రా పనులు వాలంటీర్లతో చేయిస్తున్నట్లు చెప్పారు. మొదట్లో ఒకటి, రెండు గంటలే పని ఉంటుందని చెప్పారని, నేడు అందుకు విరుద్ధంగా పని గంటలు పెరిగాయన్నారు. పనిభారం కారణంగా వేతనం కూడా పెంచాలని కోరారు.

'తాము అధికారంలోకొస్తే మున్సిపల్ కార్మికులకు న్యాయం చేస్తామన్నారు. అంగన్వాడీలకు తెలంగాణ కంటే రూ.వెయ్యి అదనంగా వేతనం ఇస్తామన్నారు. సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్నారు. విఆర్‌ఒలకు జీతాల పెంపు చేస్తామన్నారు. ఇలా 2019 ఎన్నికల్లో ఉద్యోగులు, కార్మికులకు ఎడపెడా హామీలు గుప్పించిన వైసిపి అధికారంలోకొచ్చి ఐదేళ్లు గడిచిపోతున్నా ఏఒక్కటీ అమలు చేయకపోవడంతో వేలాది మంది ఉద్యోగ, కార్మికులు సమ్మెబాట పట్టి రోడ్డెక్కిన పరిస్థితి ఉంది. ఇప్పటికే అంగన్వాడీ, సమగ్రశిక్ష ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు సమ్మెబాట పట్టగా, విఆర్‌ఒలు సైతం తమ సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె సమరం తప్పదంటూ హెచ్చరిస్తున్న పరిస్థితి నెలకొంది.

ప్రభుత్వ తీరుతో విసుగెత్తిన కార్మికులు, ఉద్యోగులు
హక్కులు, ప్రభుత్వ హామీల అమలుకు పోరుబాట
సమ్మెలో ఉన్న అంగన్వాడీ, ఎస్ఎస్ఎ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు
తమ సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదంటున్న విఆర్ఎలు
వేలాది మంది ఉద్యోగులు, కార్మికులతో నినాదాలతో దద్దరిల్లుతున్న కలెక్టరేట్ ప్రాంగణాలు

'సమ్మె'ల సమరం..!

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వంపై సమ్మెల సమరానికి దిగారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంతోపాటు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలంటూ సమ్మెబాట పట్టారు. కలెక్టరేట్ ప్రాంగణాలు ఉద్యోగులు, కార్మికుల నినాదాలతో మార్మోగుతున్నాయి. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ ఇవ్వాలని, ఫేస్ యాప్‌లను రద్దు చేయాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని, పింఛన్‌తో కూడిన ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ ఇవ్వాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలంటూ అంగన్‌వాడీలు సమ్మెబాట పట్టారు. 15 రోజులుగా ఉధృతంగా సమ్మె సాగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రెండు జిల్లాల్లో దాదాపు ఏడు వేల మందికిపైగా అంగన్‌వాడీలు సమ్మెలో ఉన్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలు సరిగా పని చేయడం లేదు. బలవంతంగా సచివాలయ ఉద్యోగులతో తెరిపించినా ఎటువంటి ప్రయోజనమూ లేకుండాపోయింది. 2019 ఎన్నికల్లో తెలంగాణ కంటే రూ.వెయ్యి అదనంగా అంగన్వాడీలకు వేతనం ఇస్తామంటూ జగన్ హామీ ఇచ్చారు. అది అమలుకు నోచుకోలేదు. తెలంగాణలో రూ.13 వేలకుపైగా అంగన్వాడీల వేతనం ఉండగా, ఇక్కడ రూ.11,500 మాత్రమే ఉంది. తాను ఇచ్చిన హామీని కూడా సిఎం మరిచిపోయారంటూ అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమ్మెబాట పట్టి తమ హక్కులపై సమరం చేస్తున్నారు. అంగన్‌వాడీల బాటలోనే సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెకు దిగారు. గడిచిన ఏడు రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు వివిధ రూపాల్లో కలెక్టరేట్ల వద్ద సమ్మెలో భాగంగా నిరసనలు చేస్తున్నారు. సిఎం జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సందర్భంగా కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని వాగ్దానం ఇచ్చి మరిచిపోయారు. సమగ్ర శిక్షలో పని చేస్తున్న అన్నిరకాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని,

కలెక్టరేట వద్ద మోకాళ్లపై నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ఉద్యోగులకు పిఆర్‌సి అమలు చేయకుండా, నెలలు తరబడి వేతనాలు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తుందని, సమగ్రశిక్ష ఉద్యోగులందరికీ హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే డిమాండ్లతో సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెకు దిగారు. ఏడు రోజులు గడిచినా ప్రభుత్వం స్పందించని పరిస్థితి నెలకొంది. జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులంతా సమ్మెబాట పట్టడంతో విద్యాశాఖపై తీవ్ర ప్రభావం పడింది.

సమ్మెకు దిగిన మున్సిపల్ కార్మికులు

కరోనాలో అంతా ఇళ్లకు పరిమితమైనప్పుడు కూడా తమ ప్రాణాలను ఫణంగా పెట్టి విధులు నిర్వహించిన మున్సిపల్ కార్మికులు గురించి ఎంత చెప్పినా తక్కువే. మున్సిపల్ కార్మికులకు నెలకు రూ.లక్ష జీతం ఇచ్చినా తక్కువే అని సిఎం జగన్ అప్పట్లో మాట్లాడారు. ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులకు వైసిపి అనేక హామీలు గుప్పించింది. నాలుగున్నరేళ్లుదాటినా ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. మున్సిపల్ కార్మికులను ఆరు నెలల్లో పర్మినెంట్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం ఇస్తామని, ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ కల్పిస్తామంటూ ఇచ్చిన ఏఒక్క హామీ అమలు చేయలేదు. సమస్యలపై ఎన్నోసార్లు చర్చలు జరిపినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మున్సిపల్ కార్మికులు మంగళవారం నుంచి సమ్మెబాట పట్టారు. మున్సిపల్ కార్మికులు సమ్మెకు దిగడంతో పట్టణ ప్రజలు ఉలిక్కిపడుతున్నారు. మున్సిపల్ కార్మికులు ఏరోజుకారోజు చెత్త తరలించకపోతే ముఖ్యంగా పట్టణాలు మురికికూపంగా మారిపోనున్నాయి. రెండు జిల్లాల్లో దాదాపు ఐదు వేల మందికిపైగా మున్సిపల్ కార్మికులు సమ్మెలో ఉన్నారు. ప్రభుత్వం ఏవిధంగా స్పందిస్తుందో వేచిచూడాలి. విఆర్‌ఒలు సైతం ఈ నెల 28న ఆందోళనకు పిలుపునిచ్చారు. నాలుగున్నరేళ్లలో రూపాయి జీతం పెంచకపోగా, డిఎ వెనక్కి తీసుకోవడం వంటి అనేక సమస్యలపై ఆందోళన బాట పట్టారు. ప్రభుత్వం స్పందించకపోతే విఆర్‌ఒలు సైతం సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. వేలాది మంది ఉద్యోగులు, కార్మికులు తమహక్కుల సాధనకై ప్రభుత్వంపై సమరానికి దిగడం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది.

ఏలూరులో..

మున్సిపల్ కార్మికుల సమ్మె ప్రారంభం

జిల్లావ్యాప్తంగా విధులు బహిష్కరించి నిరసన

ఏలూరులో పనిముట్లతో భారీ ర్యాలీ

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

నూజివీడులో..

మున్సిపల్ కార్మికులకు ఎన్నికల సమయంలో సిఎం జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ మంగళవారం సమ్మె ప్రారంభించారు. మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏలూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు తమ విధులు బహిష్కరించి ఈ సమ్మెలో పాల్గొన్నారు. వివిధ సర్కిల్స్ నుండి మున్సిపల్ ఆఫీసు వద్దకు చేరుకుని శిబిరం ఏర్పాటు చేసి ధర్నా నిర్వహించారు. అనంతరం అక్కడ నుండి కలెక్టరేట్ వరకూ పనిముట్లతో ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ క్రరవంతెన, పవర్‌పేట రైల్వే స్టేషన్ రోడ్డు, ఆర్ఆర్ పేట మెయిన్ రోడ్డు, ప్రభుత్వాసుపత్రి, ఫైర్ స్టేషన్ సెంటర్, జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ మీదుగా కలెక్టరేట్ వరకూ సాగింది. కార్మికులు చీపుర్లు, పారలతో ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సోమయ్య మాట్లాడుతూ సిఎం జగన్ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ అమలు చేయలేదని ఆయన తెలిపారు. ప్రధానంగా మున్సిపల్ కార్మికులను ఆరు నెలల్లో పర్మినెంట్ చేస్తానని, సమాన పనికి సమాన వేతనం ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తామని ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. నాలుగున్నర సంవత్సరాలు వేచి చూసి గత్యంతరం లేని పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్త సమ్మె చేపట్టినట్లు తెలిపారు. ఆరు మాసాలుగా ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నప్పటికీ మంత్రులు, అధికారులు

చింతలపూడిలో..

ఇచ్చిన హామీలు సైతం అమలు కాలేదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్, హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని, క్లాప్ ఆటోల డ్రైవర్లకు కనీస వేతనాలివ్వాలని పెద్ద ఎత్తున నినదించారు. మున్సిపల్ కార్మికులకు సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.జగన్నాధరావు, వి.సాయిబాబు, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గోపి తమ సంఘీభావం తెలిపారు. సమ్మెకు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జాన్‌బాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లావేటి కృష్ణారావు, బంగారు వెంకటేశ్వరరావు, నాగరాజు, జార్జి, బండి రాజు, గోపి, నారాయణ, ఏసురత్నం, కాళిదాసు, దావీదు, మరియన్న, వినుకొండ రమేష్, కె.సాంబశివరావు, కానూరు సత్యనారాయణ, శ్రీనివాసరావు, సోమేశ్వరరావు, రాజు, మహిళా కార్మిక నాయకులు మేతర పాప, బండి భవాని, తేగల సత్యవతి, నక్క భాగ్యలక్ష్మి , జోస్ఫిన్, దుర్గ, రమణమ్మ, శివకొండ, రంగమ్మ, అనిత, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

నూజివీడు: సిఎం జగన్ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి జి.రాజు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనమివ్వాలని, మున్సిపల్ కార్మికులకు నష్టం కలిగించే ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు హనుమాన్లు, మున్సిపల్ వర్కర్స్ యూని యన్ నాయకులు జయలక్ష్మి, రాణి, పద్మ, గౌరి, రజని, పంగిడిమ్మ, గోవింద్, ఏడుకొండలు, గాంధీ, జయరాం, సాయి, చంద్రశేఖర్, చిన్నారి, గంగాధర్‌రావు పాల్గొన్నారు.

చింతలపూడి : మున్సిపల్ కార్మికులకు ఎన్నికల ముందు సిఎం జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌విఎస్.నారాయణ డిమాండ్ చేశారు. స్థానిక నగరపంచాయతీ వద్ద మున్సిపల్ కార్మికులసమ్మెకు సిఐటియు తరపున పూర్తి మద్దతు తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కమల కుమారి, నాగరాజు, విజయరావు, పద్మ పాల్గొన్నారు.

28న విఆర్ఎల నిరాహార దీక్ష

ప్రజాశక్తి - ఏలూరు

విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 28న కలెక్టరేట్ ముందు నిరాహార దీక్ష చేపడుతున్నట్లు విఆర్ఎల అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్.లింగరాజు, జిల్లా అధ్యక్షులు బ్రహ్మాజీ, కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. విఆర్ఎలు రెండేళ్లుగా ఎన్నో ఉద్యమాలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి ఒక్క రూపాయి కూడా వేతనం పెంచలేదని, పైగా ఇస్తున్న డిఎలో కోత విధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెకు సైతం వెళతామని హెచ్చరించారు. ప్రభుత్వం తన మొండివైఖరి వీడాలని విజ్ఞప్తి చేశారు.

భిక్షాటన చేస్తూ నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

ఎస్ఎస్ఎ ఉద్యోగుల భిక్షాటన

ఏడో రోజు సమ్మెలో వినూత్న నిరసన

ఏలూరు: సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా ఏడో రోజు మంగళవారం భిక్షాటన చేసి వినూత్నంగా నిరసన తెలిపారు. కలెక్టర్ కార్యాలయం నుండి భిక్షాటన చేస్తూ స్టేట్ బ్యాంక్, రిజిస్టర్ ఆఫీస్ మీదుగా డిఇఒ కార్యాలయం వరకూ ప్రదర్శన నిర్వహించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ పెద్దపెట్టున నినదించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడుతూ విద్యాశాఖలో కీలకపాత్ర వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు వారం రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తాననే వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న పార్ట్ టైం విధానాన్ని రద్దుచేసి ఫుల్ టైం కాంట్రాక్టు విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి పని భారం తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని పోస్టులకు ఖచ్చితమైన జాబ్‌చార్ట్ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. సమగ్ర శిక్ష జెఎసి నాయకులు భగవాన్, పౌల్ రాజు, క్రాంతి, దిలీప్, బాలాజీ, రాజు సత్య, చినబాబు, వై.శ్రీనివాసరావు, వీరమణి, శ్యామల, ఝాన్సీ, వెంకటలక్ష్మి, కుమారి, కె.లక్ష్మీకాంతం, భవానీ పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభిస్తున్న కలెక్టర్

ఉత్సాహభరితంగా 'ఆడుదాం-ఆంధ్రా' ప్రారంభం

ఏలూరు: నగరంలోని అల్లూరి సీతారామరాజు క్రీడా మైదానంలో మంగళవారం అడుదాం ఆంధ్రా' కార్యక్రమం ఉల్లాసంగా.. ఉత్సాహంగా ప్రారంభమైంది. తొలుత కలెక్టర్ ప్రసన్నవెంకటేష్, ఎస్‌పి మేరీ ప్రశాంతి, జెసి లావణ్యవేణి, మేయర్ నూర్జహాన్ పెదబాబు జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. క్రీడా జ్యోతిని వెలిగించి, బెలూన్లు గాలిలోకి ఎగురవేసి ఆడుదాం ఆంధ్రా క్రీడాసంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 47 రోజులపాటు 625 సచివాలయాల పరిధిలో 1,47,000 మంది ఆటలు ఆడేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. జిల్లావ్యాప్తంగా క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీల్లో 14,354 టీములు 7198 మ్యాచ్‌ల్లో పాల్గొంటారన్నారు. ఆరోగ్యంతో పాటు ఆనందంగా ఉండేందుకు క్రీడలు ఎంతోదోహదపడతాయన్నారు. ప్రతీ సచివాలయ పరిధి నుండి సుమారు 200 మంది చొప్పున ఈ క్రీడోత్సవాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయస్థాయి నుంచి ఐదు స్థాయిల్లో ఈ పోటీలు నిర్వహించబడతాయన్నారు. ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్లకు పరిమితమై అందులోనే క్రికెట్, ఫుట్‌బాల్ వంటి ఆటలకు పరిమితమవుతున్నారని, దాని నుండి బయటపడి క్రికెట్ మైదానాలకు వచ్చి ఆటల్లో పాల్గొని తమలోని క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగించాలని ఆయన హితవు పలికారు. మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ యువతను క్రీడల్లో ప్రోత్సహించే దిశగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు సిఎం జగన్ గొప్ప సంకల్పంతో ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలను నిర్వహిస్తున్నారన్నారు.

అంగన్వాడీల నిరసన 'మోత'

ఖాళీకంచాలు మోగిస్తూ 15వ రోజు నిరసన

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో అంగన్‌వాడీలు సమ్మె 15వ రోజు సోమవారం ఖాళీ కంచాలను గరిటెలతో మోగిస్తూ తమ ఆకలిబాధలు తీర్చాలంటూ వినూత్నంగా నిరసన తెలిపారు. పలుచోట్ల ఒంటికాలిపై, చెవిలో పూలతో నిరసన తెలిపారు. అలాగే జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలు విధులు బహిష్కరించి యధావిధిగా సమ్మెను కొనసాగించారు. ప్రభుత్వం దిగొచ్చేవరకూ సమ్మెను ఆపేదిలేదంటూ వారంతా స్పష్టం చేశారు.

ఏలూరు : అంగన్వాడీలు 15వ రోజు సమ్మెలో భాగంగా కలెక్టర్ ఆఫీస్ వద్ద కంచాలు మోగిస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు ఏలూరు నగర అధ్యక్షులు బి.జగన్నాధరావు మాట్లాడుతూ అంగన్వాడీలు నాలుగున్నరేళ్లుగా అనేకసార్లు ప్రభుత్వానికి తమ సమస్యలు పరిష్కరించాలని విన్నవించుకున్నప్పటికీ స్పందించకపోవడం వల్లే సమ్మె చేపట్టారన్నారు. వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ సమ్మెకు ఆశా వర్కర్స్ యూనియన్ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా అంగన్వాడీల యూనియన్ అధ్యక్షులు టి.రజని, కార్యదర్శి దుర్గాభవాని, పి.హైమావతి, మల్లిక, అరుణకుమారి, నవతి, సిఐటియు నగర కార్యదర్శి వి.సాయిబాబు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు టి.దుర్గ మాట్లాడారు. అనంతరం కలెక్టర్‌కు వినతిని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవి, విజయ, గీత, భవాని, లోకేశ్వరి, నవ్యరాణి పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : 15వ రోజు సమ్మెలో అంగన్వాడీలు కంచాలు మోగించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కె.పోచమ్మ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్ బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. కొయ్యలగూడెం రైస్ ఫీల్డ్ అండ్ బజార్ జట్టు వర్కర్స్ యూనియన్ నాయకులు సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలోనాయకులు కె.సీతారాములు, సిహెచ్.సత్యనారాయణ, వంక దుర్గారావు, వీరాజు, ఆకుల కనకారావు, ముళ్లపూడి సురేష్, మధు, ఎం.శివ, రత్నకుమారి, సునీతరాయ్, అడపా నాగజ్యోతి, పద్మజ, మంగ, రాజేశ్వరి పాల్గొన్నారు.

భీమడోలు : అంగన్వాడీల సమ్మె 15 రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఒంటికాలిపై నిలబడి గరిటెలతో కంచాలను మోగిస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల యూనియన్ నాయకులు రాజామణి, స్వర్ణకుమారి, చల్లామణి పాల్గొన్నారు.

చింతలపూడి : అంగన్వాడీలు కంచాలు మోగిస్తూ స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.మాణిక్యం, జి.అంజమ్మ, ఆర్‌విఎస్.నారాయణ పాల్గొన్నారు.

భీమడోలులో..

మండవల్లి : మండలంలోని అంగన్వాడీలు చెవిలో పూలుపెట్టుకుని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేవరకూ సమ్మెను విరమించేది లేదని స్పష్టం చేశారు. కైకలూరు నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి బివి.రావు ధర్నా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు వాణి, చెల్లమ్మ, విజయలక్ష్మి, ఉమాదేవి, కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట కంచాలను మోగిస్తూ అంగన్వాడీలు నిరసన తెలిపారు. వీరికి సిపిఎం, సిఐటియు నేతలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొండలరావు, అప్పారావు, అంగన్వాడీలు నాగమణి, ఎస్తేరు, సరళ పాల్గొన్నారు.

చాట్రాయి : అంగన్వాడీలు నిరవధిక సమ్మె 15వ రోజు తమ ఆకలి కేకలు తీర్చాలంటూ ఖాళీ కంచాలను గరిటెలతో వాయిస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రమీలరాణి, విజయ, స్వరూప, రాణి, రాధ, సిఐటియు మండల నాయకురాలు మేడేపల్లి హెూలీ మేరీ పాల్గొన్నారు.

నూజివీడు : అంగన్వాడీలు కంచాలు మోగిస్తూ తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎన్ఆర్.హనుమానులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి జి.రాజు, అంగన్వాడీల యూనియన్ నాయకులు ఆదిలక్ష్మి, మణి, పద్మ, జ్యోతి, వసుంధర, జాన్సీ, గ్లోరీ, వెంకటేశ్వరమ్మ, శ్యామల, శాంతి కుమారి పాల్గొన్నారు.

ముసునూరు : స్థానిక సచివాలయం వద్ద అంగన్వాడీలు కంచాలు మోగిస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ప్రాజెక్టు కార్యదర్శి పల్లిపాము రాజకుమారి, పద్మజ, విద్యావతి, మేరీ సులోచన, రోజా, శిరీష, విజయలక్ష్మి, లక్ష్మి, దుర్గ, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

కలిదిండి : స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు కంచాలను మోగిస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి కామినేని శ్రీనివాస్, ఒబిసి నాయకులు లావేటి వీరశివాజీ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల యూనియన్ నాయకులు షేక్ అబిదాబేగం, జక్కంశెట్టి మేనకలక్ష్మి, కొప్పినీడి రమాదేవి పాల్గొన్నారు.

బుట్టాయగూడెం : అంగన్వాడీలు కంచాలను మోగిస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్ప, రామలక్ష్మి, మరమ్మ, భూదేవి, రామాయమ్మ, మున్ని, పార్వతి, నిర్మల పాల్గొన్నారు.

ఉంగుటూరు : అంగన్వాడీలు 15వ రోజు సమ్మెలో కంచాలతో శబ్ధం చేస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారపల్లి రమణరావు, మండల కార్యదర్శి సీరా అప్పారావు, టిడిపి ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు యాళ్ల సుజీవరావు మద్దతు తెలిపారు.

టి.నరసాపురం : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద కంచాలు మోగించి అంగన్వాడీలు వినూత్నంగా నిరసన తెలిపారు. 15 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

జంగారెడ్డిగూడెం : అంగన్వాడీలు వినూత్నంగా కోతికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. అనంతరం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద కంచాలు మోగించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్‌కె.సుభాషిణి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ముదినేపల్లి : మండలంలోని అంగన్వాడీలు కంచాలు మోగిస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దారుకు వినతిని అందించారు.

నిడమర్రు : ప్రభుత్వం దిగివచ్చే వరకూ పోరాటం కొనసాగిస్తామని మండలంలోని అంగన్వాడీలు స్పష్టం చేశారు. సమ్మె 15వ రోజు సందర్భంగా కంచాలను మోగిస్తూ నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి దున్నపోతుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారపల్లి రమణారావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఆర్.రామలక్ష్మి. ఎస్.ధనలక్ష్మి, కెవి.సత్యవతి, నిమ్మల పార్వతి, కోన జయమ్మ, ఈశ్వరి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

కైకలూరు : ఎంపిడిఒ కార్యాలయం ఎదుట కంచాలను గరిటెలతో మోగిస్తూ అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బందితోపాటు తల్లులు, పిల్లలు పాల్గొని నిరసన తెలిపారు.

వేగివాడలో దారుణం

భార్య కాపురానికి రావడం లేదని కత్తితో దాడి

అత్త మృతి, నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - పెదవేగి/ఏలూరు స్పోర్ట్స్

భార్య కాపురానికి రావడంలేదని ఓ భర్త దారుణానికి తెగబడ్డాడు. భార్య, అత్తతోపాటు మరో నలుగురిపై విచక్షణారహితంగా దాడిచేశాడు. ఈ ఘటనలో అత్త ప్రాణాలు కోల్పోయింది. పెదవేగి ఎస్ఐ ఎం.లక్ష్మణ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వేగివాడకు చెందిన షేక్ పఠాన్ బాజీకి కామవరపుకోట మండలం తడికలపూడికి చెందిన షకీరాతో ఏడేళ్ల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు పిల్లలు. షకీరా తల్లి ఆషా(హూరీ) కూడా కొంతకాలం క్రితం వేగివాడ వచ్చి, కూతురు ఇంటికి సమీపంలోనే నివాసం ఉంటూ ఓ వ్యక్తితో సహజీవనం చేస్తోంది. కాగా పఠాన్ బాజీ భార్య షకీరాపై అనుమానం పెంచుకోవడంతో భార్యభర్తల మధ్య తరచూ విబేధాలు తలెత్తేవి. పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయతీలు నిర్వహించారు. అయినా వారిద్దరి మధ్య సఖ్యత లేకపోవడంతో షకీరా కొంతకాలంగా తల్లి దగ్గరే ఉంటోంది. దీంతో పఠాన్ బాజీ అత్తపైన, భార్యపైన కక్ష పెంచుకుని పథకం ప్రకారం మంగళవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో మాంసం నరికే కత్తితో భార్య షకీరా, అత్త అషాను విచక్షణారహితంగా నరికేశాడు. దీంతో ఆషా(40) అక్కడికక్కడే మృతిచెందింది. అడ్డొచ్చిన తడికలపూడికి చెందిన భీమేశ్వరరావుపైన, నిందితుని సమీప బంధువులైన మరో ఇద్దరు మహిళపైనా దాడిచేశాడు. ఈ దాడిలో షకీరా, భీమేశ్వరరావుతోపాటు మరో ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు 108 అబులెన్సులో ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నిందితుడు పరారీలో ఉన్నాడని, కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

మృతిచెందిన ఆషా

భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి

జంగారెడ్డిగూడెం : ప్రజా వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకువచ్చిన లాండ్ టైటిల్ చట్టాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని చింతలపూడి మాజీ ఎంఎల్ఎ గంటా మురళీ రామకృష్ణ అన్నారు. మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని మురళీ రామకృష్ణ సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఐదవ రోజు రిలే నిరాహార దీక్షలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు, న్యాయవాదులు ముళ్ళపూడి శ్రీనివాసరావు, గన్నమని శేఖర్, షేక్ హీరాహకీం, మాదేపల్లి క్రాంతికుమార్‌లు దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండవ లక్ష్మణరావు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

చాట్రాయి : మండలంలోని చిన్నంపేట గ్రామంలో యువ భారత శక్తి ఫౌండేషన్ సభ్యులు బుడుపుల రామకృష్ణ ఇంటి వద్ద మంగళవారం 25 మంది వృద్ధులు, వితంతువులకు క్రిస్టమస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం చాట్రాయి మండల కార్యదర్శి కొమ్ము ఆనందం పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

చింతలపూడి : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించడానికి గడప-గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎ ఉన్నమాట్ల ఎలిజా అన్నారు. మండలంలోని లింగగూడెంలో గడప-గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెసుకోవటానికి ప్రజల ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పెనుబోయిన ప్రభావతి నాగబాబు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన

ఆగిరిపల్లి : భావితరాల భవిష్యత్తుకు ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలని, ప్లాస్టిక్ వినియోగం వల్ల మానవ మనుగడకు ముప్పు వాటిల్లనుందని అడవినెక్కలం గ్రామ సర్పంచి వేము రాజు అన్నారు. ఆనంద మహిళా మండలి ఆధ్వర్యంలో అడవినెక్కలం గ్రామంలో ప్లాస్టిక్ వినియోగం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనంద మహిళా మండలి అధ్యక్షురాలు టి.సంధానాని, పవర్ మినిస్ట్రీస్ ఛైర్మన్ టి.విజయబాబు, బి.డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

అవగాహనా ర్యాలీ..

నేరాలు - ఘోరాలు

అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

నూజివీడు రూరల్ : పట్టణంలోని కొప్పు వెలమ పేట విక్టోరియా టౌన్ హాల్ వెనుకవైపు ఉన్న బొబ్బది చంద్రరావు, శశిరేఖ దంపుతుల పూరిల్లు మంగళవారం అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఇంటిలోని సామాగ్రి, రూ.20 వేల నగదు కాలి బూడిద అయ్యాయి. అగ్నిమాపక కేంద్రం అందుబాటులో లేకపోవడంతో యువకులే మంటలను ఆర్పారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బైకును ఢీకొన్న బస్సు

నూజివీడు రూరల్ : మండలంలోని దేవరగుంట అడ్డరోడ్డు వద్ద మంగళవారం తెల్లవారుజామున నూజివీడు డిపోకు చెందిన ఎపిఎస్ఆర్‌టిసి హయ్యర్ బస్సు ద్విచక్ర వాహనదారున్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మండలంలోని మరసపూడి గ్రామానికి చెందిన గద్దల రాజేష్(32) తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు అందించిన సమాచారంతో 108 అంబులెన్స్‌లో క్షతగాత్రున్ని నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. రూరల్ ఎస్ఐ తలారి రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కోడిపందేలు, పేకాట స్థావరాలపై దాడి

చింతలపూడి : కోడిపందేళ్ళ, పేకాట స్థావరాలపై దాడులు చేసినట్లు చింతలపూడి ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం చింతలపూడి మండలం రేచర్ల పరిధిలో పేకాట స్థావరాలపై పోలీసులు దాడి చేసి నలుగురు వ్యక్తుల వద్ద నుంచి రూ.1,450 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదే విధంగా నాగిరెడ్డిగూడెంలో కోడిపందేళ్లపై దాడి చేసి నలుగురు వ్యక్తుల వద్ద నుంచి రూ.1,500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

కాపు కాచి వ్యక్తిపై దాడి

భీమడోలు : పూళ్ల గ్రామంలో పాత గొడవల నేపథ్యంలో దారి కాచి ఒక వ్యక్తిని గాయపరిచిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో కాండ్రు ఇస్సాక్, ఇంజేటి కృపమ్మ అనే ఇద్దరు నిందితులను మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు భీమడోలు ఎస్ఐ చావా సురేష్ తెలిపారు. భీమడోలు పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన పాతపాటి నాగరాజుతో నిందితులకు ఆర్థికపరమైన గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నిందితులపై నాగరాజు గతంలో కేసు నమోదైంది. ఈ విషయమై రాజీ పడాలని నిందితులు నాగరాజుపై ఒత్తిడి తెచ్చారు. అయినప్పటికీ నాగరాజు దీనికి అంగీకరించకపోవడంతో నిందితులు ఒంటరిగా వస్తున్న నాగరాజుపై దాడి చేశారు. ఈ ఘటనలో గాయపడిన నాగరాజు వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేరారు. ప్రాథమిక విచారణ అనంతరం నిందితులను అదుపులోకి తీసుకొని భీమడోలు కోర్టుకు హాజరు పరిచారు. కోర్టు వారు నిందితులకు రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

కలుపు మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

జీలుగుమిల్లి : కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండలంలోని దర్భగూడెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన యడ్లపల్లి మధు(25) కుటుంబ కలహాల నేపథ్యంలో కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి అతడిని హుటాహుటిన చికిత్స నిమిత్తం 108లో జంగారెడ్డిగూడెంలోని ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం అతన్ని అబ్జర్వేషన్‌లో పెట్టినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

మృతుని వివరాలు లభ్యం

ఏలూరు స్పోర్ట్స్ : ఏలూరు నగరంలో సోమవారం రైలు పట్టాలపై మృతి చెందిన వివరాలు మంగళవారం లభించాయి. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు రూరల్ ప్రాంతంలోని నాగేంద్ర కాలనీకి చెందిన మారిశెట్టి సాయి(24) నిద్రలేమి వ్యాధితో బాధపడుతూ, గుర్తుతెలియని రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో రైల్వే ఎస్ఐ నరసింహారావు మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి చేయించి బంధువులకు అప్పగించారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

జీలుగుమిల్లి: ఆర్థిక లావాదేవీలతో మనస్తాపం చెంది ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండలంలో ఉదయ భాస్కర్ కాలనీలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కె.నాగు కూలీ పనులు చేసుకుంటూ జీవనం గడుపుతుండగా ఆర్థిక లావాదేవీలతో సతమతమవుతూ మనస్తాపం చెంది ఉరేసుకున్నాడు. మెరుగైన చికిత్స నిమిత్తం జంగారెడ్డిగూడెంలోని ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. అతని పరిస్థితి విషమంగా ఉండటంతో ఏలూరు తరలించనున్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ఏలూరు స్పోర్ట్స్ : పెదవేగి మండలం కొప్పాకకు చెందిన దేవరపల్లి అంజలి ప్రియ గత కొంతకాలంగా గర్భకోశ సమస్యతో బాధపడుతుండగా ఆమె బంధువులు ఏలూరు హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. అక్కడ అంజలి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో అశోక్ నగర్‌లో ఉన్నటువంటి ఆయుష్ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. వైద్యులు ఆమెకు గత వారం రోజులుగా వైద్యం చేస్తూ సుమారు రూ.4 లక్షల 70 వేలు వరకు వైద్య ఖర్చుల రూపంలో వసూలు చేశారని మృతురాలి బంధువులు తెలిపారు. చివరకు అంజలి పరిస్థితి విషమించి మంగళవారం ఉదయం మృతి చెందింది. అయితే అంజలి మృతిపై కుటుంబసభ్యులకు పలు అనుమానాలున్నాయి. వైద్య ఖర్చులు పేరుతో లక్షలు వసూలు చేసి చివరికి తమ కుమార్తె మృతదేహాన్ని బయటకు పంపారని కొప్పాక గ్రామస్తులు మృతదేహంతో ఆసుపత్రి వద్ద ధర్నాకు దిగారు. సమాచారం తెలుసుకున్న ఏలూరు రెండవ పట్టణ సిఐ, ఎస్ఐ తమ సిబ్బందితో అక్కడకు చేరుకుని పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. అదే సమయంలో దెందులూరు ఎంఎల్ఎ కొఠారు అబ్బయ్య చౌదరి ఆయుష్ ఆస్పత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి మృతురాలి బంధువులను ఓదార్చారు. ఎట్టకేలకు మృతురాలి బంధువులకు రూ.6 లక్షలను ఆయుష్ ఆసుపత్రి యాజమాన్యం చెల్లించినట్లు స్పష్టంగా తెలుస్తుంది.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

క్రీడా నైపుణ్యం పెంపొందించేందుకే 'ఆడుదాం ఆంధ్రా'

ట్రైయినీ కలెక్టర్ శ్రీపూజ

టి.నరసాపురం : క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న శ్రీపూజ

టి.నరసాపురం : గ్రామీణ ప్రాంతాల యువకుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేదుకే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టారని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ పూజ తెలిపారు. మండలంలోని బొర్రంపాలెం హైస్కూల్‌లో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ముందుగా ఆర్‌డిఒ అద్దయ్య, జెడ్‌పిటిసి సామంతపూడి సూరిబాబులతో కలిసి జ్యోతి ప్రజ్వల చేశారు. వాలీబాల్ ఆడి ఆటను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎండిఒ మంగా కుమారి, తహశీల్దార్ జెవి సుబ్బారావు, సర్పంచి కలపర్తి వెంకటేశ్వరమ్మ, ఎంపిటిసిలు తోట సుజాత, కలపర్తి శ్యామల, కార్యదర్శి కృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మండవల్లి : శరీరదారుఢ్యానికి, మానసికోల్లాసాన్ని పెంపొందించేందుకు ఆటలు ఎంతగానో దోహదపడతాయని ప్రతిపాడు సర్పంచి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు బేతపూడి ఏసేబు రాజు స్పష్టం చేశారు. మండలంలోని భైరవపట్నం ఆర్‌సిఎం చర్చిలో జరిగిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మంగళవారం ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తి కలిగిన ఆటగాళ్లు ఆటలను ఆడాలని అన్నారు. ఆటలో నైపుణ్యత కనబరిచి బహుమతులను గెలిచి గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్లపాడు సచివాలయ సెక్రటరీ మద్దినేని కొండలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

భీమడోలు : మండలంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాలుగు కేంద్రాల్లో క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. గుండుగొలనులో గ్రామ ఉప సర్పంచి, వైసిపి గ్రామ అధ్యక్షులు ముదిండి సూర్యనారాయణ రాజు క్రీడా పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులతో పాటు వైసిపి గ్రామ సచివాలయాల కన్వీనర్ గొటికల మురళీ పాల్గొన్నారు. ఆగడాల లంకలో ఎంపిపి కనుమాల రామయ్య పోటీలను ప్రారంభించారు. భీమడోలులో జెడ్‌పిటిసి సభ్యులు తుమ్మగుంట భవాని రంగా, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షురాలు పి.సునీత మాన్సింగ్, ఎఎంసి ఛైర్‌పర్సన్ ఇంజేటి నీలిమ జూనియర్, ఎంపిడిఒ, తహశీల్దార్ సంయుక్తంగా క్రీడా పోటీలను ప్రారంభించి, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు.

ద్వారకాతిరుమల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మంగళవారం ద్వారకాతిరుమల దేవస్థానం హైస్కూల్ గ్రౌండ్‌లో క్రీడలను గోపాలపురం నియోజకవర్గ ఎంఎల్ఎ తలారి వెంకట్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో నైపుణ్యాలు కలిగిన క్రీడాకారులను ఎంపిక చేసి వారిని మండలస్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి వరకు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కుంటం స్వర్ణలత, జెడ్‌పిటిసి చిగురుపల్లి శామ్యూల్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, వైసిపి యూత్ లీడర్ పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, తహశీల్దార్ పి.సతీష్ పాల్గొన్నారు.

చింతలపూడి : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని నియోజకవర్గ ఎంఎల్ఎ ఉన్నమాట్ల ఎలిజా అన్నారు. పట్టణంలో జూనియర్ కళాశాల వద్ద ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణజ్యోతి, ఎంపిడిఒ మురళీకృష్ణ, సిటీ మెడికల్ దుర్గారావు, మిర్యాల దిలీప్ పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం గురించి కనీసం స్థానిక నాయకులకు చెప్పలేదని స్థానిక నాయకులు అధికారులను ప్రశ్నించారు. ఈ విషయంపై ఎంఎల్ఎ అధికారులను ప్రశ్నించారు. ఇది సరైన పద్ధతి కాదని, మళ్లీ ఇలాగే కొనసాగితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ముసునూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ఆణిముత్యాలను జాతీయ స్థాయిలో ఆడించేందుకు ఈ ఆడుదాం ఆంధ్రా పోటీలను

ముసునూరు : పోటీలను ప్రారంభించిన నాయకులు

ప్రారంభించినట్లు జడ్‌పిటిసి డాక్టర్ ప్రతాప్, వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయనలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ముసునూరు, చెక్కపల్లి, వేల్పుచర్ల, గోపవరం, రమణక్కపేట, గుడిపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఎంపిపి కొండా దుర్గాభవాని వెంకట్రావ్, ఎంపిడిఒ జి.రాణిల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కోర్లగుంట సోసైటీ అధ్యక్షులు మూల్పురి నాగవల్లేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లోని యువకులు టీవీలకు, సెల్‌ఫోన్లకు ఆకర్షితులై చెడు వ్యసనాలకు దూరంగా వుండేందుకు ఈ పోటీలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి-2 పాముల గంగధరరావు, ఎంపిటిసిలు, సర్పంచి కె.విజయలక్ష్మి, పేరంకృష్ణ, తహశీల్దార్ దాసరి సుధ, ఇఒపిఆర్‌డి బసవరాజు అచ్యుత సత్యనారాయణ, ఆఫీస్ ఎఒ కూచిపూడి సాయిరామ్, జూనియర్ అసిస్టెంట్ సన్నీరాజన్, వ్యాయామ ఉపాధ్యాయులు ఆలీఖాన్, బి.సుకుమార్ పాల్గొన్నారు.

నూజివీడు రూరల్ : మండలంలోని మీర్జాపురం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను మంగళవారం ఎంఎల్ఎ మేక వెంకట ప్రతాప్ అప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికి తీయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

చాట్రాయి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు మంగళవారం మర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నంపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిత్తపూరు గ్రామాల్లో ప్రారంభమయ్యాయి. చనుబండ గ్రామంలో ఉషోదయ హై స్కూల్‌లో ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ ఛైర్మన్ దేశిరెడ్డి రాఘవ రెడ్డి ప్రారంభించగా మండల తహశీల్దార్ సిహెచ్.విశ్వనాథరావు, ఎపిఎం టి.శేఖర్, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మెడికల్ డిపార్ట్మెంట్, సచివాలయం-1, సచివాలయం-2 మహిళా పోలీసులు పాల్గొన్నారు. ఈ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో మొదటిరోజు షటిల్ ఆటలను ప్రారంభించారు. మొత్తం 13 టీములు పాల్గొనగా ఇందులో 11 టీములు బాలురు, నాలుగు టీములు మహిళలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి విస్సంపల్లి జ్యోతి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడమే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని డ్వామా ప్రాజెక్ట్ ఇన్‌చార్జి అధికారిణి ఎవి.విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం మండలంలోని బర్రింకలపాడు గురుకుల పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను ఎంపిపి కోర్స పోసమ్మతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి వసంతరావు, సర్పంచి వనమా రాంబాబు, ఎంపిటిసి సున్నం సురేష్, నాలీ శ్రీను పాల్గొన్నారు.

ఆగిరిపల్లి : మండల పరిధిలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్‌పిటిసి పి.వీరబాబు, ఆగిరిపల్లి సర్పంచి సిహెచ్.లక్ష్మీ విక్టర్‌బాబు, తహశీల్దార్ ఎం.ఉదయభాస్కరరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు పి.నరశింహారావు, ఎంపిపి జి.అనూష, జిల్లా కార్యదర్శి ఎం.హరిబాబు, ఎంపిడిఒ పి.శంకరరావు పాల్గొన్నారు.

ముదినేపల్లి : మండల కేంద్రమైన ముదినేపల్లి జెడ్‌పి హైస్కూల్‌లో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ముదినేపల్లి, పెయ్యేరు గ్రామాల సర్పంచులు నిమ్మగడ్డ కైకమ్మ, అల్లు సుశీల ప్రారంభించారు. ఈ సందర్భంగా కైకమ్మ మాట్లాడుతూ యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్రా పేరుతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె.శ్రీనివాస్, ఎంపిడిఒ పి.మల్లేశ్వరి, ఎంఇఒ కె.నరేష్ కుమార్, హైస్కూల్ హెచ్‌ఎం పాల్గొన్నారు.

పోలవరం: పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అరకొరగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. క్రికెట్ ఆటకు ఒక జట్టు వచ్చి మరో జట్టు రాకపోవడంతో క్రీడాకారులు నిరాశ చెంది క్రీడా మైదానం నుంచి వెనుతిరిగారు. ఈ విషయాన్ని గుర్తించి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలోని ఆటల పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు తగిన సమాచారాన్ని ఆటగాళ్లకు తెలపాలని, ప్రభుత్వం అందించే అన్ని రకాల ఆట వస్తువులను అందించాలని క్రీడాకారులు కోరుకుంటున్నారు.

పలుచోట్ల వంగవీటి రంగా వర్ధంతి

ప్రజాశక్తి - చింతలపూడి

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి వంగవీటి మోహన్ రంగా ఎంతోగానో కృషి చేశారని చింతలపూడి ఎస్‌సి రైట్స్ ప్రొటెక్షన్ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుర్తి నాగేశ్వరరావు, ఆత్కూరి సుబ్బారావు, కాపు సంఘం నాయకులు తోట శివ అన్నారు. కీర్తిశేషులు వంగవీటి మోహన రంగా 35వ వర్ధంతి రంగా విగ్రహ నిర్మాణ, అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చింతలపూడి పాత బస్టాండ్‌లో ఉన్నటువంటి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పేదలకు చింతలపూడి కాపు నాయకులు, పలు కుల సంఘాల నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగవీటి మోహనరంగా విగ్రహ నిర్మాణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తోట శివ నాగరాజు(నాని), సెక్రటరీ ముత్యాల శ్రీనివాస్(చిన్ని), వైస్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

భీమడోలు : మోహన రంగా 35వ వర్ధంతి పురస్కరించుకొని భీమడోలు సంత మార్కెట్‌లో ఏర్పాటు చేసిన వంగవీటి రంగా విగ్రహానికి రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా పలువురు పూలమాలలు వేసి నివాళులు సమర్పించారు. ప్రముఖుల చేతులు మీదుగా పేదలకు పళ్ళను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, జనసేన ఉంగుటూరు కన్వీనర్ పి.ధర్మరాజు, వైసిపి నాయకులు పసుపులేటి సత్యనారాయణ, బిజెపి నాయకురాలు ఎం.కృష్ణకుమారి పాల్గొన్నారు.

ద్వారకా తిరుమల : వంగవీటి మోహన్ రంగ 35వ వర్ధంతి మండల కేంద్రమైన ద్వారకాతిరుమల వసంత నగర్ కాలనీలో మంగళవారం ఉదయం ఆయన అభిమానులు నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహాన్ని శుభ్రపరిచి పాలాభిషేకం చేశారు. అనంతరం పూలదండలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మండవల్లి : వంగవీటి మోహన రంగా ఒక వర్గానికి, ఒక కులానికి మాత్రమే చెందిన వ్యక్తి కాదని ప్రతి ఒక్కరి హృదయాల్లో చిరస్థాయిలో నిలిచిపోయిన వ్యక్తి అని కైకలూరు ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు స్పష్టం చేశారు. వంగవీటి మోహనరంగా 35 వర్ధంతి పురస్కరించుకుని మంగళవారం స్థానిక ప్రధాన సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచి మెండ జాన్సీ, చేబోయిన వీర్రాజు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్ : పట్టణంలో రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వంగవీటి మోహన రంగా వర్ధంతి కార్యక్రమంలో ఎంఎల్ఎ మేక వెంకట ప్రతాప్ అప్పారావు పాల్గొన్నారు. దీనిలో భాగంగా ఎంఎల్ఎ వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రంగా మిత్రమండలి నాయకులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. రంగా వర్ధంతి సందర్భంగా జనసేన సమన్వయకర్త బర్మా ఫణి బాబు రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి నూజివీడు నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్రబోయిన వెంకటేశ్వరరావు రంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

కైకలూరు : వంగవీటి మోహన రంగా 35వ వర్ధంతిని మండలంలో మంగళవారం నిర్వహించారు. పలు గ్రామాల్లో ఆయన విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కైకలూరు గాంధీ బొమ్మ వద్ద రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వారిలో మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, మాజీ ఎంఎల్‌సి కమ్మిలి విఠల్ రావు, జనసేన నియోజకవర్గం నాయకులు కొల్లి వరప్రసాద్, టిడిపి నాయకులు బికెఎం.నాని, బిజెపి నాయకులు, సినీ ప్రొడ్యూసర్ పైడిపాటి శివశంకర్, తెలుగు యువత కార్యదర్శి పులా రాజి, వీర మహిళ తోట లక్ష్మి పాల్గొన్నారు.

ఏలూరు టౌన్ : కులమతాలకు అతీతంగా ప్రజలందరూ అభిమానించే గొప్ప వ్యక్తి వంగవీటి మోహన రంగ అని నగరపాలక సంస్థ కో-ఆప్షన్స్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. స్థానిక మెయిన్ బజార్ కన్నయ్య పార్క్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహం వద్ద సుధా భక్తుల రాజేష్, కిరణ్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంకదారు ప్రవీణ్, సబ్బన శ్రీనివాసరావు, వైసిపి లీడర్ మధ్యనపు ప్రభాకర్, విగ్రహ నిర్మాణకర్త సుధాబత్తుల రాజేష్ పాల్గొన్నారు.

ముదినేపల్లి : వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రంగా విగ్రహానికి పలువురు ఘనంగా నివాళులర్పించారు. ముదినేపల్లిలో సంత మార్కెట్ వద్ద ఉన్న రంగా విగ్రహానికి కాంగ్రెస్ కైకలూరు నియోజకవర్గం కన్వీనర్ మంగినేని బాబ్జి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణారావు, టిడిపి నాయకులు చలసాని జగన్మోహన్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా సిపిఐ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 16వ డివిజన్ శాఖలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు డేగా ప్రభాకర్ హాజరై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి, పార్టీ పోరాటాలను వివరించారు. స్ఫూర్తి భవన్ వద్ద పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. కంద్రికగూడెం శాఖలో డివిజన్ ఇన్‌ఛార్జి మావూరి విజయ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కొత్తపేట శాఖలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబీ పతాకావిష్కరణ చేశారు. పార్టీ శాఖల్లో ఉదయం నుంచి పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ఆర్ఆర్ పేట స్ఫూర్తి భవన్ వద్ద 99వ వ్యవస్థాపక దినోత్సవ సభను ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ అధ్యక్షతన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబీ, మావూరి విజయ, అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, నాగం అచ్యుత్ పాల్గొన్నారు.

బుట్టాయగూడెం : ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ఎప్పుడూ ముందుంటుందని సిపిఐ మండల కార్యదర్శి కారం ధారయ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దారయ్య ఆధ్వర్యంలో సీనియర్ కామ్రేడ్ పాముల పాపదాసు చేతుల మీదుగా అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాముల పాపదాసు, కుర్సం సూర్యచంద్రరావు, చోడేం గంగారాజు, కొమరం గౌతమి, కారం వీరమ్మ, ఉడతా గంగమ్మ, సరియం మంగరావు, కుంజా గంగాదేవి, కుంజా సీత, తాతి శాంతి ప్రియ, చోడేం మహేశ్వరి, కొమరం మల్లేష్ పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : బడుగు, బలహీన వర్గాల వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సిపిఐ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొయ్యలగూడెం పట్టణంలో సిపిఐ కార్యాలయం వద్ద జమ్మి శ్రీనివాసరావు అధ్యక్షతన పార్టీ జెండాను ఎగురవేశారు. ఎర్రంపేట, రాజవరం, కనకద్రిపురం, మంగపతి దేవి పేట గ్రామాల్లో సిపిఐ నాయకులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ మండల సహాయక కార్యదర్శి ఆంజనేయరాజు, ముఠా కార్మికులు, గుదే శ్రీను, పెద్దకాపు పాల్గొన్నారు.

చింతలపూడి : భారతదేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న పార్టీ సిపిఐ అని సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్లపల్లి వసంతరావు అన్నారు. సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం మండలంలో ఘనంగా నిర్వహించారు. చింతలపూడి సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ జెండాను ఆవిష్కరించారు. మండలంలో ఎర్రగుంటపల్లి గ్రామంలో సిపిఐ పతాకాన్ని శ్రీరామాచార్యులు ఆవిష్కరించగా పాత చింతలపూడి గ్రామంలో బోడ వజ్రం రేచర్లలో దొంతకృష్ణ గనిజర్లలో బోయ పుల్లయ్య, ఎండపల్లి ఎస్‌కె.మస్తాన్, శివాపురం వేంపాటి వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరించగా సిపిఐ ఆఫీసులో మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య అధ్యక్షతన 99వ ఆవిర్భావ దినోత్సవ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు పుల్లూరి సోమశేఖర ఆచార్యులు, తొరలపాటి బాబు, పట్టణ కార్యదర్శి ఎస్‌కె.జానీ పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల : రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ద్వారకాతిరుమలలో ఘనంగా నిర్వహించారు. సిపిఐ పతాకాన్ని జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు బండి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు గొలిమే బాల యేసు, మాంద్రు బాలరాజు పాల్గొన్నారు.

కోడూరు జాన్సీభాయ్ మృతి

ముదినేపల్లి : ముదినేపల్లికి చెందిన టిడిపి జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కోడూరు శేషుబాబు మాతృమూర్తి కోడూరు జాన్సీభాయ్(93) మంగళవారం మృతి చెందారు. జాన్సీ బాయ్ ముదినేపల్లి గ్రామ సర్పంచిగా ఏకధాటిగా 18 ఏళ్లు పనిచేసిన కీర్తిశేషులు కోడూరు వెంకటేశ్వరరావు భార్య. ఆమె పార్థివ దేహాన్ని మాజీమంత్రి కామినేని శ్రీనివాస్, నియోజకవర్గ టిడిపి యువనేత కొడాలి వినోద్, మండల టిడిపి సీనియర్ నాయకులు శోభనాద్రి చౌదరి, వీరమల్లు నరసింహారావు, సందర్శించారు. జాన్సీ భాయ్ అంత్యక్రియలు బుధవారం జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

పేదలకు భోజనాల పంపిణీ

జంగారెడ్డిగూడెం : క్రిస్టమస్‌ను పురస్కరించుకొని స్థానిక రిడీమ్ ఇండియా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 500 మందికి భోజనాలు పంపిణీ చేశారు. రిడీమ్ ఇండియా వర్షిప్ సెంటర్ వద్ద డాక్టర్ మనోహర్ జేమ్స్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ రిడీమ్ ఇండియా మినిస్ట్రీస్ ఆర్థిక సహాయంతో పంపిణీ చేశామని పాస్టర్ జోసఫ్ చిక్కాల తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సైన్స్ పోటీలకు ఉపాధ్యాయిని ఎంపిక

టి.నరసాపురం : రాష్ట్ర స్థాయిలో జరిగే ఉపాధ్యాయ విభాగం సైన్స్ పోటీలకు మండలంలోని అప్పలరాజుగూడెం ఆంధ్రప్రదేశ్ బాలురు గురుకుల పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయురాలు సిహెచ్.అనురాధ ఎంపికైనట్లు మంగళవారం తెలిపారు. 'బడ్జెట్ ఫ్రెండ్లీ యూవి డస్ట్ బిన్' వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ స్థానాన్ని సాధించి ఈనెల 29న కడపలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడంతో పాఠశాల ప్రిన్సిపల్ శంకరరావు అభినందించారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం

ఉంగుటూరు : ఉంగుటూరులో ఇటీవల అగ్నిప్రమాదంలో పూరి గుడిసె కాలిపోయిన బాధితులకు జనసేన నియోజకవర్గ కన్వీనర్ పత్సమట్ల ధర్మరాజు రూ.5 వేలు సాయాన్ని మంగళవారం అందించారు. ఆయన వెంట జనసేన మండల అధ్యక్షుడు పి.రాంబాబు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ పనుల వివరాలు అందజేయాలి'

చాట్రాయి : 2022-23 సంవత్సర కాలంలో బూరుగుగూడెం గ్రామంలో చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనుల వివరాలు సమాచార హక్కు చట్టం ద్వారా నివేదిక ఇవ్వాలని నూజివీడు నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ చిన్నం రామకోటయ్య మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో కోరారు. పనిచేసిన కూలీల వివరాలు, వచ్చిన నిధులు, సామాజిక తనిఖీ వివరాలను సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం అందజేయాలని సంబంధిత అధికారులను కోరడం జరిగింది.

చేబ్రోలులో అన్న సమారాధన

ఉంగుటూరు : చేబ్రోలు పోలీస్ స్టేషన్ సమీపంలోని ఆంజనేయ స్వామివారి ఆలయంలో అన్నసమారాధన మంగళవారం జరిగింది. ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు పురస్కరించుకుని ఆలయ ఆవరణలో దాత కమ్ముల గోపి అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి కొరిపల్లి జయలక్ష్మి, వైసిపి నాయకులు పుప్పాల గోపి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు విష్ణుమూర్తి పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, VADLAMUDI VASANTA LAKSHMI W/o. Vadlamudi Hari Babu, D.No. 1-106, Main Road, Nelapogula, Veeravasaram-534240, W.G.Dt. A.P. I have changed my name from **VADLAMUDI VASANTARAO** (Old name) to **VADLAMUDI VASANTA LAKSHMI** (New name) hence forth I am being called **VADLAMUDI VASANTA LAKSHMI** W/o. Vadlamudi Hari Babu, for all purposes.

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE: ELURU
E.P.No. 322/2011
in O.S.No.348/2007

Between :
Golla Yalamanda Rao -DHR/plaintiff
And
Sri. Lanka Srinivasa Rao and another -JDRs/Defendants

పై నెంబరు గ్రంధములో డిక్రీ బాకీ వసూలు కొరకు జెడిఆర్/ప్రతివాదులు యొక్క సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములు గల ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది.08-01-2024వ తేదీన ఉదయం 10-30 గం॥లకు పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయబడును. యావన్మంది వేలంపాటలో పాల్గొని పాడుకోవచ్చును. కోర్టు వారి షరతులు వర్తించును.

షెడ్యూలు ఆస్థి వివరము : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు సబ్-రిజిస్ట్రారు యిలాకా, ఏలూరు నగరం, టి.యస్.నెం. 1572, పాత అసెస్‌మెంట్ నెం. 3294 దాఖలా చ.గ.130లు అందులో గల పెంకుటిల్లు నెం. 3బి-3-8కు హద్దులు ॥
దక్షిణం - శ్రీ వేంకటేశ్వరస్వామి గుడి తాలూకు ఆస్థి
తూర్పు - డి.మధుసూధనరావు ఆస్థి
పడమర- మున్సిపల్ బజారు
ఉత్తరం - ఆర్.లక్ష్మణరావు ఆస్థి
ఈ హద్దుల మధ్య సుమారు 130 చ.గ.ల ఇంటి స్థలం, అందలి పెంకుటిల్లుతో సహా వేలం వేయుదురు.
డిహెచ్ఆర్ విలువ : రూ.2,00,000/-
అమీనా విలువ : రూ.7,50,000/-

ఇట్లు :
ఈదుపుగంటి శ్రీనివాసబాబు,
అట్లూరి రవికుమార్,
అడ్వకేట్స్, ఏలూరు,
08812-239498
ఏలూరు,
తేది : 22-12-2023

దావా సమను
మహారాజశ్రీ పాలకొల్లు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 117/2021

Between:
దాట్ల సూర్యకాంతమ్మ -వాది
AND
1. ఆకుల శివన్నారాయణ
2. ఆకుల మహేశ్‌బాబు -ప్రతివాది

To:
ఆకుల శివన్నారాయణ, S/o. సుబ్బారావు, వయస్సు 60 సంవత్సరాలు, వ్యాపారం, C/o. సామా రామారావు, కోళ్ళపర్రు, ఆకివీడు మండలము, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాదికి ఎన్నిసార్లు సమనులు పంపించినప్పటికి దావా సమనులు అమలు జరిగియుండలేదు. కావున పై నెంబరు వాయిదా రోజున అనగా **ది. 29-12-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరు అయ్యి మీ వాదన దాఖలు చేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షములో దావా తీర్మానం చేయబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
జి.వి.సుబ్బారావు, అడ్వకేట్
పాలకొల్లు, సెల్: 9849418841

MUNICIPAL CORPORATION, ELURU

e-PROCUREMENT TENDER NOTICE No: 269-280/General/2023-24, Dated. 27-12-2023

The Commissioner, Municipal Corporation, Eluru invites tenders from interested, eligible bidders for **"Balance works 12 No's of Community Hall at various places in Municipal Corporation, Eluru"** Total No. of works is **12** with an amount of Rs. **81.50** Lakhs.

Tender schedules are available on e-procurement market place from 27-12-2023. Last date of receipt of tenders is 03-01-2024. Further details can be seen at e-procurement market place at **www.apeprocurement.gov.in** or contact Commissioner, Municipal Corporation, Eluru, Eluru District (Phone/ Fax: 08812-245990).

Sd/- **COMMISSIONER**
MUNICIPAL CORPORATION, ELURU